




నేడు పెంచలయ్య సంతాప సభ

యు.వాసుకి, 'వీఎస్ఆర్' రాక

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

గంజాయి ముఠా చేతిలో అత్యంత కిరాతకంగా హత్యకు గురైన కె. పెంచలయ్య సంతాప సభ నేడు నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు స్థానిక టౌన్ హాలులో జరిగే ఈ సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు యు. వాసుకి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. జిల్లాలోని సిపిఐ, సిపిఐఎంఎల్, సిపిఐ ఎంఎల్ న్యూ డ్రమోక్రసీ, బిఎస్‌పి, ఆర్‌పిఐ,. ఎస్‌యుసిఐ, వైసిపి, టిడిపి, కాంగ్రెస్, పౌరహక్కుల సంఘం, ప్రజా సంఘాల ప్రతినిధులను ఆహ్వానించామని ఆయన తెలిపారు. పార్టీ , ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాని ఆయన కోరారు.



కె. పెంచలయ్య (ఫైల్)

మేయర్ వ్యవహారంలో

విజేత టిడిపినా..వైసిపినా..?

- ౦స్రవంతి రాజీనామా సమర్పణ
- ౦గోవాలో టిడిపి కార్పొరేటర్లు జల్..
- ౦వైసిపి మైండ్ గేమ్
- ౦టిడిపి కార్పొరేటర్లకు కాసుల పంట

మేయర్ స్రవంతి వ్యవహారంలో అధికార టిడిపి పరిస్థితి 'కొండన తవ్వి ఎలుకను పట్టినట్లు' అన్న చందంగా మారింది. ఒంటరి ఉన్న మేయర్ స్రవంతిని పదవి నుంచి దించడానికి టిడిపి పన్నిన వ్యూహంలో వైసిపి మైండ్ గేమ్ ఆడింది..మేయర్ ఎన్నిక తమకెందుకు అనుకున్న కార్పొరేటర్లకు అధికారపార్టీ భారీ తాయిలాలు అందించినట్లు ప్రచారం జరుగుతోంది. కాసుల పంట పండినట్లు సమాచారం. వైసిపి నుంచి వచ్చిన నాయకులకు పెద్ద మొత్తంలో నగదు చేరినట్లు తెలుస్తోంది.. గోవాలో టిడిపి కార్పొరేటర్లు జల్ అవుతున్నారు.. 18న ఏదో జరిగిపోతుందనుకుంటే శనివారం రాత్రి తమ పదవికి రాజీనామా ప్రకటించడం, దివారం ఉదయం కలెక్టరేట్‌లో లేఖ అందజేయించారు. ఈ పరిణా మాలతో టిడిపి కంగుతింది.. మేయర్ వ్యవహారంలో విజేత టిడిపినా.. వైసిపినా అర్థం కాక ప్రజలు తలలు పట్టు కుంటున్నారు.

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

మేయర్ స్రవంతిని పదవి నుంచి దించడానికి టిడిపి చేసిన వ్యూహ రచన చేసింది.. నాలుగేళ్ల కాలం పూర్తి కావడంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. 18న సమావేశం ఏర్పాటు చేయడానికి కలెక్టర్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. స్రవంతికి, వైసిపి సంబంధం లేదని ప్రకటించారు. 41 మంది కార్పొరేటర్లు టిడిపికి అనుకూలంగా ఉండడంతో ఇక స్రవంతి ఇంటికి వెళ్లడం ఖాయంగా కనిపించింది.. కేవలం 12 మంది కార్పొరేటర్ల బలం ఉన్న వైసిపి నాయకులు ఏదో చేయాలని వ్యూహరచన చేశారు. టిడిపిలో ఉన్న ఐదుగురు కార్పొరేటర్లను మాజీ మంత్రి పి. అనిల్‌కుమార్‌యాదవ్, ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేర్చిన విషయం తెలిసిందే. అప్పటి వరకు కార్పొరేటర్లను పట్టించుకోని మంత్రి నారాయణ తన వ్యూహాన్ని బయటకు తీశారు. వైసిపిలోకి వెళ్లిన ఇద్దరు కార్పొరేటర్లతోపాటు వైసిపిలో ఎప్పటి నుండో ఉన్న కరీముల్లా, బొబ్బల శ్రీనివాసులను టిడిపిలోకి తీసుకొచ్చారు.. ఇందుకోసం మంత్రి నారాయణ కోట్ల రూపాయాలు ఖర్చు చేశారని ప్రచారం జరుగుతోంది. కార్పొరేటర్లకు భారీ తాయిలాలతోపాటు, నగదు అందజేసినట్లు సమా చారం. ఇక్కడే ఉంటే ఏం జరుగు తుందో తెలియక టిడిపి మద్దతు ఇస్తున్న కార్పొరేట్లను క్యాంప్‌నకు తరలించారు. ఆదివారం సాయంత్రానికి అందరూ గోవాకు చేరారు. తమకు సరైనా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదనతో ఉన్న కార్పొరేటర్లకు మేయర్ అవిశ్వాస తీర్మానం కారణంగా అపారమైన గౌరవం, డబ్బు, తాయినాలు వచ్చి పడడంతో కార్పొరేటర్లు తబ్బిఉబ్బిపోతున్నారు. కేవలం ఆరునెలల మేయర్ పదవి, టిడిపి నేతల పరువు కోసం కోట్ల ఖర్చు చేసుకోవాల్సి వచ్చింది.



మేయర్ పి స్రవంతి

వైసిపి వ్యూహం బెడిసినా...!

మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం విషయంలో వైసిపి వ్యూహం బెడిసింది..మంత్రి నారాయణపై అసమ్మతితో ఉన్న కార్పొరేటర్ల వైసిపి నేతలకు టచ్‌లోకి వెళ్లారు. వైసిపి నేతలు దీనిని ఆసరా చేసుకొని అదికారపార్టీకి అనుకూలంగా ఉన్న ఐదుగురు కార్పొరేటర్లను వైసిపిలో చేర్చుకోవడం పెద్ద విషయమే. మరికొందరు కార్పొరేటర్లు ఇలానే తీసుకొచ్చి మేయర్ విషయంలో టిడిపికి షాక్ ఇవ్వాలని భావించారు. సాఫీగా సాగిపోతుంద నిభావించిన టిడిపి నాయకులకు వైసిపి సవాల్ విసిరింది. మాజీ మంత్రులు కాకాణి, అనిల్ కుమార్‌యాదవ్, ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి వ్యూహరచనా చేసి ఏదో చేయాలని చూశారు. అధికార టిడిపి కొత్త వ్యూహాలతో చిత్తు చేసింది. ఇక్కడ వైసిపి నాయకులకు, పార్టీకి పోయింది ఏమీ కనిపించడం లేదు. మేయర్ తమ పార్టీ కాదు. అవిశ్వాసతీర్మానం గెలిచినా, ఓడినా తమకు పెద్దగా ఉపయోగం లేదు. మంత్రి పి. నారాయణ, ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ప్రతిష్ట, పార్టీ అదిష్టానం వద్ద పట్టుకోసం కష్టపడాల్సి వచ్చింది. కోట్లాది రూపాయాలు ఆరు నెలల కోసం ఖర్చు చేయాల్సి వచ్చింది. వైసిపి వ్యూహంలో టిడిపినే చిక్కుకుందని ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామాలతో వైసిపి నేతలు ఖుషీగా ఉన్నారు..

మేయర్ రాజీనామా సమర్పణ

మేయర్ స్రవంతి తమ రాజీనామా పత్రాన్ని కలెక్టరేట్‌లో అందజేశారు. ఆదివారం కావడంతో కలెక్టర్‌కు వాట్సాఫ్‌లో పంపారు.ఆ కాఫీని కలెక్టరేట్‌లో తమ వారితో అందజేయించారు. టిడిపి నాయకులు స్పీడ్ కావడం, కార్పొరేటర్లు క్యాంపుకు తీసుకెళ్లడం, భారీ తాయిలాలతో ఎక్కక్కడ కార్పొరేటర్లను లాక్ చేయ డంతో వైసిపి నేతలు సలహాతో శనివారం రాత్రి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. విజయం సాధించలేమని తెలియడంతో అవిశ్వాస సమావేశానికి అవ కాశం లేకుండా చేశారు. కలెక్టర్ అమోదం తెలిపిన వెంటనే డిప్యూటీ మేయర్ , మేయర్‌గా బాధ్యతలు తీసుకుంటారు. తరువాత నూతన మేయర్ ఎన్నిక జరుగుంది. మేయర్ వ్యవహారంలో విజేత వైసిపినా, టిడిపినా అనే సందేహం ప్రజల్లో నెలకొంది.

లేబర్ కోడ్లను రద్దు చేయాల్సిందే..!

సిఐటియు నగర కమిటీ డిమాండ్ -జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను రద్దు చేయాల్సిందేనని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. విశాఖలో ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు 18వ అఖిలభారత మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆదివారం బాలాజీ నగర్ లోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్‌లో సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరించేవిధంగా ఉన్నాయ న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ అమలు విషయంలో కార్మికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా అమలు చేసేందుకు పూను కోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వాధినేతలు కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న ప్రస్తుత తరుణంలో జరగనున్న ఈ మహాసభలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అంగన్‌వాడీ ఆశ వర్కర్స్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అందజేయాలని,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, బోర్డు ద్వారా కార్మికులకు పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ అన్ని చెల్లించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, 8 గంటల పని విధానాన్ని యధా విధంగా కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, విద్య, వైద్య రంగాలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ కత్తి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, ఏ కామాక్షి, బాబురావు, బి రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాశి వారిని వీధులపాలు చేసిందని, వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు మండల కమిటీ డిమాండ్ చేసింది. గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ఆటో కార్మిక సంఘం నాయకులు అఖిల గుంట జార్జి సిఐటియు జెండాను ఆదివారం ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.. రైతు సంఘం నాయకులు డ్రామా కష్ణయ్య సు బాన్ గుడ్లూరు సిపిఎం కమిటీ కార్యదర్శి లు గుత్తి మల్లికార్జున కొట్టే వెంకయ్య ఐద్వ అధ్యక్షురాలు సుంకర విజయలక్ష్మి కళ్యాణి కోటేశ్వరమ్మ రామాల శ్రీనివాసులురెడ్డి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణ కోటేష్ కే మాల కొండయ్య ఉన్నారు.



గుడ్లూరులో..

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ,బాలికల పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగింది. 1982-83 విద్యా సంవత్సరంలో కందుకూరు జిల్లా పరిషత్ బాలికల, బాలుర పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల సమావేశం చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందాల మధ్య జరుపుకున్నారు. వారు చదువుకున్న పాఠశాలలో కలియ తిరగడంతో పాటు పాఠశాల అభివద్ధికి తమ వంతుగా ఏమి సహకరించాలని విషయంపై కూడా సమావేశంలో చర్చిం చుకున్నారు. సమావేశానికి వచ్చిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివద్ధికి, ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులకు దాదాపు 5 లక్షల రూపాయలు చందాల రూపంలో స్వచ్ఛందంగా అందజేశారు. మరికొంత సాయం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



కందుకూరులో పూర్వ విద్యార్థులు కలిసిన దృశ్యం..

శరత్‌బాబుకు అభినందనలు


ప్రజాశక్తి- కందుకూరు :హ్యూమన్ వెల్ఫేర్ అండ్ జస్టిస్ అసోసియేషన్ డైరెక్టర్ పీయూష్ శర్మ వి. శరత్ బాబును పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్ గా హెచ్ డబ్ల్యు అండ్ జెఎలో నియమించారు. అందుకు సంబంధించిన అధికారిక ధృవపత్రాన్ని శరత్ బాబుకు సంస్థ అంద జేసింది.ఈ సందర్భంగా పలువురు శరత్ బాబును అభి.నందించారు. శరత్ బాబు కొన్ని దశాబ్దాలుగా సామాజిక సేవలో నిరంతరాయంగా పనిచేస్తున్నారు. రక్తదాతగా,గుప్తదాతగా, పేద విద్యార్థులకు పలు సేవలందించారు.



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులో దోస్తు ఫౌండేషన్ అండ్ జెనిటు టెక్నాలజల్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు. గుడ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఒంగోలుకు చెందిన ప్రముఖ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉపాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సాయి శశిని డాక్టర్ జి ఉమాపతి చౌదరి ప్రకాష్ గుడ్లూరు గ్రామ పెద్దలు పువ్వాడి వేణుగోపాల్ మేకపోతుల రాఘవయ్య పారా జనార్ధన చెన్నారెడ్డి మహేష్ కురిసి పాటి రవికాంత్ కర్పూరపు అశోక్ సర్పంచ్ పాలకీర్తి శంకర్ శిబిరాన్ని ప్రారంభించారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

రక్తదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు :క్రిస్మస్‌ను పురస్కరించుకుని కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు ఇచ్చిన పిలుపుమేరకు కానిస్టేబుల్ కంభం అనూష , కందుకూరు సంతోష్ నగర్ విలియం కేరి తెలుగు బాప్టిస్ట్ చర్చి వారితో మాట్లాడి ఆదివారం చర్చి ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో చర్చి సభ్యులు ముఖ్యంగా మహిళలు చాలా ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. పాస్టర్ డాక్టర్ ఏ.ప్రతాప్ చర్చిలో రక్తదానం,నేత్రదానం, అవయవదానం గురించి అవగాహన కల్పించారు. ఇంకా రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడారు. రక్తదానం చేసినవారికి అభినందనలు తెలిపారు.



సామిరెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

రోడ్ల నిర్మాణానికి రూ.11.45 కోట్లు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :సర్వేపల్లి నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్ల మరమ్మతుల కోసం రూ 11.45 కోట్లు మంజూరైనట్లు ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. కృష్ణపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ముత్తుకూరు – మామిడిపూడి రోడ్డు నిర్మాణానికి రూ.2.16 కోట్లు, 21 కిలోమీటర్ల మేర రూ.11.45 కోట్లతో ఐదు రోడ్ల పనులు చేయబోతున్నాయన్నారు. అదానీ ఫౌండేషన్ కష్ణపట్నంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వహించడంతో పాటు రూ.5 కోట్లతో అభివద్ధి పనులు చేపడుతుందన్నారు. రాష్ట్రంలో పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.2100 కోట్లు మంజూరు చేశారని, వైసీపీ ఐదేళ్ల పాలనలో అధ్వానంగా మారిన రోడ్లకు కూటమి ప్రభుత్వంలో కొత్త రూపు తెస్తున్నారు.

సంతాన సాఫల్యత సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు :సంతాన సాఫల్యత, పునరుత్పత్తి వైద్యంసేవలందించడంలో అగ్రగామిగా ఉన్న ప్రశాంతి ఫెర్టిలిటీ సేవల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఆదివారం మాగుంట లే అవుట్ ప్రాంతంలో ఈ కేంద్రాన్ని రూరల్ ఎంఎల్ఎ సతీమణి కోటంరెడ్డి సుజాతరెడ్డి, ఐఎంఎ అధ్యక్షులు మస్తాన్‌బాషా, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహిళా ఆరోగ్య కేంద్రాల సేవలు పట్టణానికి ఎంతో అవసరమని, అనేక కుటుంబాలకు నాణ్యమైన ఐవిఎఫ్, మహిళా ఆరోగ్య చికిత్సలు ఈ కేంద్రం ద్వారా అందుతాయన్నారు. డాక్టరు గీతా హరిప్రియ పలువురు వైద్యులు పాల్గొన్నారు.



ఎంఎల్‌సిని కలిసిన టిడిపి నాయకులు

ఎంఎల్‌సి శ్రీకాంత్‌ను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి,కందుకూరు :ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ ను ఆయన నివాసములో వలేటివారిపాలెం మండలంలోని నూకవరం తెలుగు దేశం పార్టీనాయకులు దాచర్ల వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ంలో టిడిపి కార్యకర్తలు పలువురు ఉన్నారు.

'నాగార్జున' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : లీడ్ 2025 జాతీయ ఛాంపియన్ షిప్ లో కందుకూరు నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ 5వ తరగతి విద్యార్థిని ఆర్. శరణ్య తేజ రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించడం పట్ల స్కూల్ డైరెక్టర్ వి.షాలిని రెడ్డి అభినందనలు తెలిపారు. శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ సాధించిన విద్యార్థుల అభినందన సభ జరిగినది. డైరెక్టర్ వి.షాలిని రెడ్డి మాట్లాడుతూ మా స్కూలు విద్యార్థిని సాధించిన ర్యాంకుకు లీడ్ టీం అభినందనలు తెలియజేస్తూ అత్యుత్తమ విజయానికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించిన విద్యార్థినికి అభినందనలు తెలియజేసిన వారిలో నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్ ,వి.మర్రెడ్డి,కరణం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.



ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

'మామిడాల' ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - నెల్లూరు :ముత్తుకూరు మండలం, కష్ణపట్నంలో శ్రీ కామాక్షి సమేత శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం, శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానాల ఛైర్మన్‌గా మామిడాలతో పాటు పాలకమండలితో ప్రమాణస్వీకారం చేశారు. ఆయన నేత ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. కష్ణపట్నం ఆలయాల అభివద్ధి విషయంలో తాము మొదటి నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో భూసేకరణ జరిపినప్పుడు పోరాడి ఎకరాకు రూ.3 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.7 లక్షల నుంచి రూ.7.75 లక్షల వరకు పెరిగేలా కషి చేశామన్నారు.

పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ :చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల రెయిన్ బో చిల్డ్రన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఆ హాస్పిటల్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ రమేష్ కంచర్ల అన్నారు. నగరంలోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని ప్రసూతి, పిల్లల బందాలతో, తమ హాస్పిటల్ బందాలు సంప్రదింపులు జరిపి తమ వైద్యశాల సేవలంది స్తుందని తెలిపారు. ముఖ్యంగా అధునాతన పీడియాట్రిక్ క్రిటికల్ కేర్, నియోనాటాలజి, గ్యాస్ట్రో ఎంటరాలజీ, పీడియాట్రిక్ న్యూరాలజీ, పల్మనాలజీ, నెఫ్రాలజీ, పలు కీలకమైన వైద్య సేవలను పిల్లలకు అందిస్తామని తెలిపారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, తూర్పు భారతదేశ అంతట తమ హాస్పిటల్ ద్వారా సేవలందించనున్నట్లు తెలిపారు. జోనల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



నేడు మంత్రి సత్యకుమార్ రాక

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడు జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి 8.00 గంటలకు తిరుపతి నుంచి కారులో బయలుదేరి రాత్రి 10.00 గంటలకు నగరానికి చేరుకుని రాత్రి బస చేస్తారని తెలిపారు.15వ తేది నగరంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.



నగర కమిటీకి సాయంఅందజేస్తున్న దృశ్యం

పెంచలయ్య కుటుంబానికి సాయం

ప్రజాశక్తి -నెల్లూరు

పెంచలయ్య కుటుంబానికి సహాయార్థం సిపిఎం 15వ డివిజన్ శాఖ తరపున మిత్రులు సహకారంతో రూ.50 వేలు సిపిఎం నగర కమిటీకి అందజేశారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ నగదును అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ నాయకులు కత్తి శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు, అత్తిమూరు శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు,15వ డివిజన్ సిపిఎం నాయకులు పాల్గొన్నారు

ఇంధన పొదుపుపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు – 2025 సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో ఇంధన పొదుపు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు విస్తత స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎస్ఈ కె. రాఘవేంద్రం తెలిపారు. ఆదివారం విద్యుత్తు భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా, నేడు విద్యుత్ భవన్ నుండి కస్తూరిబా కళాక్షేత్రం వరకు ఇంధన పొదుపు ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హిమాన్షు శుక్ల హాజరై జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు జిల్లాలోని విద్యుత్ శాఖకు చెందిన అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ :ప్రజా సమస్యల పరిష్కరించడమే తమ పార్టీ ధ్యేయమని, సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అన్నారు. స్థానిక సంతపేట సిపిఐ కార్యాలయంలో ఆదివారం, ఎపి ప్రజా నాట్యమండలి జిల్లా సమితి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ నాట్య మండలి అధ్యక్షులు గుది విజయకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సాయి మాట్లాడారు. సిపిఐ శతజయంతి ఉత్సవాలు జనవరి 10వ తేదీన కోవూరులోని సాయిబాబా గుడి పక్కన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో సాంస్కతిక మేళా కార్యక్రమం, ప్రజానాట్యమండలి నిర్వహిస్తుందని తెలిపారు. నాయకులు నంది పోగు రమణయ్య, పి.జిలాని ఖాన్, జిలాని, పి.లీలా మోహన్, దండూరి కామేశ్వరరావు, తల్లు సీనయ్య, షేక్ షబ్బీర్ భాష, బాబు, రమేష్, సంజన, స్వప్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యచరణకు ఆహ్వానం



ప్రజాశక్తి-ఉదయగిరి : మెట్ట ప్రాంత అభివృద్ధి భావితరాల భవిష్యత్తు నిర్దేశ్య నిర్మాణ వసలలు నివారణ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తదితర సమస్యలపై నూతన కార్యచరణ ఏర్పాటు సమావేశానికి నియోజకవర్గంలోని పలు మండలాల నాయకులను ఆహ్వానం పలికినట్లు జిల్లా సాధన కమిటీ, జన విజ్ఞాన వేదిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి రెవెన్యూ డివిజన్ సాధన కొరకు పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ త్వరగా పూర్తి చేయాలని ఉదయగిరి నుండి నందవరం వరకు డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్లతో జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ వేణుగోపాల్ సూచనలతో తీసుకున్న నిర్ణయంతో ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు మండలాల సంబంధించిన ముఖ్య కార్యకర్తలతో రాజకీయాలకతీతంగా కార్యాచరణ రూపొందించడం కోసం శుక్రవారం 19వ తేదీ ఉదయగిరిలో జరిగే సమావేశం ఉన్నందున ప్రజాశక్తులు సిద్ధం చేసి ఆహ్వాన కార్యక్రమం ప్రారంభించామన్నారు. అందులో భాగంగా ఉదయగిరి సీతారాంపురం వరికుంటపాడు దుత్తలూరు మండలాలను సంబంధించిన మండలాల ముఖ్య నేతలను కలవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కమ్మిత శ్రీనివాసులు రెడ్డి, గాజులపల్లి రామిరెడ్డి, దద్దిగ అఫ్జల్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కావలి : సమాజంలో గిరిజనులు పేదరికంతో విద్య, వైద్యానికి దూరంగా ఉంటూ నిరుపేదలుగా జీవిస్తున్నారని, వారు ముఖ్యంగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకొని జీవితంలో ఎదగాలని మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలోని కొత్త గిరిజన కాలనీలో కుటుంబ గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చలికాలంలో గిరిజనుల కువస్త్రాలను అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి మాట్లాడుతూ కాలనీల్లోని బడి బయట ఉన్న గిరిజన విద్యార్థులను పాఠశాలలకు పంపి విద్యాబుద్ధులు నేర్పించాలని తల్లిదండ్రులకు తెలిపారు. మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ కోఆర్డినేటర్ డేనియల్ బాబ్జి పాల్గొని గిరిజనులకు సేవలు అందించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు కత్తి చెంచులక్ష్మి, జయంపు మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

'టివిఎస్' ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం కావలి ఎంఎల్ఎ దగుమాటి. వెంకటక్రిష్ణారెడ్డి చేతుల మీదుగా టి.వి.ఎస్. ట్రస్ట్-2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గపు ఎంఎల్ఎ దగుమాటి. వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తోట. వెంకటేశ్వర్లు తన తండ్రి ఆశయాలను ప్రజలకు చేరువ చేసేందుకు తండ్రి కీర్తి శేషులు తోట. వెంకట శేషయ్య పేరుమీద టివిఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి, ప్రజలకు నిరంతరం సేవలు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించిన 2019 సంవత్సరం నుండి తన ట్రస్ట్ సభ్యులు, ట్రస్ట్ శ్రేయోభిలాషులు నిరంతరము వెన్నంటే ఉంటూ, ట్రస్ట్ కార్యకలాపాల్లో పాల్గొంటూ, ట్రస్ట్‌ను విజయవంతంగా ముందుకు తీసుకు వెళుతున్నందుకు, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు, సెక్రెటరీ గాదిరెడ్డి. హరినాథ్, మీకోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి. దిలీప్ కుమార్, ట్రస్ట్ శ్రేయోభిలాషులు రాచగిరి. బాబ్జి, గునకల. శివయ్య, అమిరిశెట్టి. హజరతయ్య, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, పి.వి.ఎన్. సుధాకర రావు, మాజీ జె.బి. కాలేజ్ లెక్చరర్ డి.సుబ్బారావు, తిరుమలశెట్టి.లక్ష్మీనారాయణ, మండవ వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ముత్తుకూరు : కృష్ణపట్నం గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వ సిద్దేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆలయాలను మరింతగా అభివృద్ధి చేస్తామని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆలయాల నూతన పాలకమండలి పదవి ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమం ఏర్పాట్లను ఆలయ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ వి.గిరికృష్ణ పర్యవేక్షణ చేశారు. స్థానిక ఎంఎల్ఎ సోమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆలయ చైర్మన్‌గా మామిడాల శ్రీనివాసులు, సభ్యులుగా తొమ్మిది మంది పదవి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమం గురించి ఎంఎల్ఎ సోమిరెడ్డి మాట్లాడారు. రూ.2కోట్ల 50లక్షలతో మరో నాలుగు పనులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని టెండర్లు కూడా పిలిచినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

మల్లికార్జున్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : విపిఆర్ దంపతుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ దొడ్ల మల్లికార్జున్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎం.ఎస్.ఎం.ఇ. డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర చౌదరి అన్నారు. ఆదివారం కుడితిపాలెం గ్రామం కాకర్ల దిబ్బ ఎస్‌టి కాలనీలో టిడిపి కోవూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు దొడ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రావెళ్ల వీరేంద్ర నాయుడు కాలనీవాసులకు గ్యాస్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నక్షత్ర స్కూల్ వ్యవస్థాపకులు జీవన్, టిడిపి గ్రామ అధ్యక్షులు అప్పాని శ్రీనివాసులు, షేక్ ఇస్మాయిల్, గ్రామ ఉపాధ్యక్షులు వీరారెడ్డి, గ్రామ కార్యదర్శి వలుమూడి చెన్నయ్య, గుమ్మడి పరందమయ్య, క్లస్టల్ ఇన్‌ఛార్జ్ ఈరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-దగదర్తి : రోడ్డు ప్రమాదంలో ఉలవపాడు మండలం పెద్దపుట్టపుపాలెం చెందిన కోమరి నరసింహులు (56) గాయపడిన సంఘటన మండల పరిధిలోని ఉలవపాళ్ల ఆంజనేయ స్వామి గుడి సమీపంలో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్ కథనం మేరకు.. పెద్దపట్టపు పాలెం నుంచి నెల్లూరు వైపు వెళ్తుండగా ఉలవపాళ్ల సమీపంలోని ముందు వెళ్తున్న లారీ యూటర్న్ తీసుకునేందుకు ఒకసారిగాలో అవ్వడంతో వెనక వస్తున్న బైకు ఢీకొట్టడంతో గాయాలయ్యాయని తెలిపారు. హుటాహుటిన 1033 నేషనల్ హైవే వాహనంలో నెల్లూరు అపోలోకి పంపించడం జరిగిందని వారు తెలిపారు.

ఉచితంగా కరాటే శిక్షణ

ప్రజాశక్తి బిట్రగుంట : నేటి బాలలే రేపటి పౌరులు అని ముస్లిం మైనార్టీ నాయకులు, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జహీర్ పేర్కొన్నారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కరాటే తరగతులను అంతర్జాతీయ కరాటే బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ రవి గన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. థైక్వాండో కరాటే విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జహీర్, సత్యనారాయణలు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యతో పాటు కరాటేలో ప్రతిభ ఉండాలని, మానసిక వికాసానికి చదువు, క్రీడలతో పాటు, టైక్వాండో కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బర్నాడ్, గౌరవ అధ్యక్షులు నూక సాని శ్రీనివాసులు, కుందుర్తి శ్రీనివాసులు, స్పర్జన్ రాజ్, గోవిందరాజులు, మన్యం శ్రీనివాసులు, జనార్ధన్, రమణ రెడ్డి, మురళి, శేఖర్, శ్యామ్ సుందర్, జిలాని, బాబ్జి, గోపి, ప్రభుత్వ ఆయుష్ డాక్టర్ కొర్ర చంద్రశేఖర్, ప్రయివేటు వైద్యులు ఆనంద్ సాగర్, ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్లు గోపిశెట్టి శ్రీహరి, మనోహర్ నాయుడు, జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, ఏనుగుల ప్రభాకర్ రెడ్డి, ప్రభావతి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలస్థాయిలో క్రికెట్ ఆటలో విజేతలుగా నిలిచి డివిజన్ స్థాయి క్రికెట్లో కూడా విజేతలుగా నిలిచారని ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారులు టి.వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజనల్ స్థాయిలో ఉపాధ్యాయులు క్రికెట్ పోటీలో ఆడడం సంతోషదాయకమని క్రికెట్ పోటీలలో ఉదయగిరి మండల ఉపాధ్యాయ క్రికెట్ టీముకు ఎఎస్‌పేట మండల స్థాయి టీమ్‌కు సంగం మండలంలోని ప్రభుత్వ ఉన్నత కోరిమెర్ల పాఠశాల గ్రౌండ్‌లో మ్యాచ్ జరుగుతుందన్నారు. అందులో భాగంగా విద్యాశాఖ అధికారులు టి.వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసులు క్రికెట్ క్రీడను తిలకించి పోటీలలో పాల్గొనే ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు గురుకుల పాఠశాలలో చదువుతున్న కుమార్తెకు ఆదివారం భోజనం తినిపించి తిరిగి ఇంటి ప్రయాణమైన ఆ భార్యభర్తలను రోడ్డు ప్రమాదం కబలించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆత్మకూరు మండలం బోయిళ్లచిరువెళ్ల గ్రామానికి చెందిన మాధవ, (40) మనోజా(37) దంపతులు ఆత్మకూరులోని గురుకుల పాఠశాలలో చదువుతున్న చిన్న కుమార్తె మనస్వినికి ఇంటి నుంచి తెచ్చిన భోజనం తినిపించేందుకు వచ్చారు. పాఠశాలకు చేరుకుని కుమార్తెకు అన్నం తినిపించి తిరిగి ఇంటికి బైక్‌పై వెళ్తున్న క్రమంలో ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో కడప వైపు నుండి నెల్లూరు వైపు వస్తున్న ఇన్నోవా కారు ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే భార్యభర్తలు మతి చెందారు. కుటుంబ పెద్దలు ఇద్దరు చనిపోవడంతో ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారని బంధుమిత్రులు విలపిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ జిలాని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మకూరు ఎంవిఐ రాములు ప్రమాదస్థలాన్ని పరిశీలించారు.

వినియోగదారులకు సంతృప్తికర సేవలందిస్తాం..

- విద్యుత్ శాఖ ఎస్ఇ కె.రాఘవేంద్రం

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి-నెల్లూరు

మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తూ, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించడంలో తన శక్తి మేరకు కృషి చేస్తామని ఎస్ఇ కె.రాఘవేంద్రం అన్నారు. విద్యుత్ వినియోగదారులకు ఛార్జీల మోత నుంచి విముక్తి కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం 'పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' అనే కొత్త పథకాన్ని అమలు చేస్తుందని. జిల్లా ప్రజలు ఆ పథకం ద్వారా లబ్ధి పొందాలని, అందుకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి.. ఎంత ఖర్చు అవుతుంది.. ప్రభుత్వం ఎంత మేరకు సబ్సిడీ అందజేస్తుందో ఆయన మాటల్లోనే..

ప్రశ్న. సిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో లబ్ధి పొందాలంటే దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలి.. దరఖాస్తుతోపాటు ఏయే పత్రాలు జత చేయాల్సి ఉంటుంది..?

జవాబు. ఆసక్తి కలిగిన ప్రజలు తమ దరఖాస్తును 'ప్లేస్టోర్' లో అందుబాటులో ఉన్న పిఎం సూర్యఘర్, క్యూఆర్‌బిపిఎం సూర్యఘర్ అను రెండు రకాల యాప్స్ ఏదో ఒక డౌన్లోడ్ చేసుకొని దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు ఆరు నెలల విద్యుత్తు బిల్లులను జత చేయాలి. ఈ పథకం వ్యక్తిగత నివాస, సమూహ గృహ కామన్ సర్వీసులకు వర్తిస్తుంది. దరఖాస్తు సమర్పించి డిస్కం క్లియరెన్స్ పొందిన తర్వాత వినియోగదారులు నమోదు చేసుకున్న విక్రేతల నుండి సోలార్ ప్లాంట్ను ఇన్స్టాల్ చేసుకోవాలి. పని పూర్తయిన తర్వాత వినియోగదారుడు నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్ అమర్చిన తర్వాత వినియోగదారుడు పోర్టల్లో బ్యాంకు ఖాతా వివరాలను అప్లోడ్ చేసుకోవాలి. సబ్సిడీ 30రోజుల్లోగా చెల్లించ బడుతుంది. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్‌ను ఇన్స్టాల్ చేయడానికి అవసరమైన సుమారుగా పైకప్పు మీద 10 చదరపు మీటర్ల స్థలం ఉండాలి. ఒక కిలోవాటు రూఫ్టాప్ కెపాసిటీ కోసం సుమారు మూడు నుండి నాలుగు ప్యానెల్లు ఒక మీటర్ వెడల్పు 1.6 మీటర్ల ఎత్తు కొలతలతో అమర్చబడ తాయి. వినియోగదారుడు పైకప్పు పటిష్టతను ధృవీకరించాలి.

ప్రశ్న. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' పథకం జిల్లాలో అమలు చేస్తున్నారా. ప్రభుత్వం సబ్సిడీ ఎంత మొత్తం అందజేస్తుంది. సోలార్ విద్యుత్ ఎన్ని యూనిట్లు ఉచితంగా వినియోగించుకోవచ్చు..?

జవాబు. కేంద్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ యోజన పేరుతో రూ.75.021 కోట్ల నిధులతో సరికొత్త పథకాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ పథకంలో ఇళ్లపై సౌరశక్తి ఫలకాల అమర్చుకోనేందుకు ఉత్సాహం ఉన్న వారికి, విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యాన్ని బట్టి ఇంటికి రూ.30వేల నుంచి రూ.78వేల వరకు సబ్సిడీ ఇస్తుంది. అదే సమయంలో సౌరశక్తి ఫలకాల నుంచి ఉత్పాదన అయిన విద్యుత్తులో నెలకు 300యూనిట్లు వరకు ఉచితంగా వినియోగించు కోవచ్చు. మిగిలిన విద్యుత్ ప్రభుత్వం తీసుకుంటుంది. కోటి ఇళ్లకు ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన ఈ పథకం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం ద్వారా గృహాలకు విద్యుత్ వినియోగం సరాసరి నెలకు 150 యూనిట్లు ఉన్నవారు ఒక కిలో వాట్ నుంచి రెండు కిలో వాట్ వరకు సోలార్ రూఫ్టాప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకుంటే వారికి రూ.30వేల నుంచి రూ.60వేల వరకు సబ్సిడీగా అందజేస్తారు. 150 నుంచి 300 యూనిట్లు విద్యుత్ వినియోగం గలవారు రెండు నుండి మూడు కిలోమీటర్ల సోలార్ రూఫ్టాప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకుంటే రూ.60వేల నుండి రూ.78వేల వరకు సబ్సిడీ పొందవచ్చు.

ప్రశ్న. ఈ పథకం వినియోగించు కోవడం ద్వారా వినియోగదారులకు ఉపయోగం ఉంటుంది..?

జవాబు : ఒక కిలోవాట్ సోలార్ రూఫ్టాప్ ప్యానెల్ నెలకు దాదాపు 125 యూనిట్లను ఉత్పత్తి చేస్తుంది కాబట్టి వినియోగదారుడు డిస్కామ్ నుండి కనీస వమ్ము విద్యుత్ బిల్లును పొందుతారు. సోలార్ రూఫ్ ప్యానెల్ సూర్యుని వేడిని పీల్చుకోవడం వల్ల ఇల్లు చల్లగా ఉంటాయి. రూఫ్‌టాప్ ప్యానెల్ చుట్టూ చల్లటి గాలి ఉంటుంది. వినియోగదారుడు పెట్టిన పెట్టుబడి ఐదు నుండి ఆరు సంవత్సరాల లోపల మూలధన వ్యయాన్ని తిరిగి పొందుతారు.

ప్రశ్న.వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఎపి విద్యుత్ నియంత్రణ మండలి ఎంత శాతం రాయితీ ఇస్తుంది. ఈ రాయితీ చెల్లింపునకు గడువు ఎప్పటి వరకు ఉంది..?

జవాబు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ట్రాన్స్‌ఫార్మర్ మెయింటెనెన్స్ చేయాలని సిబ్బందికి సూచనలు చేశాం. మెరుగైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలన్నారు. ఆ విధంగా సేవలందించాలని రోజు సంస్థ మంచిపేరు వస్తుందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి సెక్షన్ ఆఫీసర్‌పై ఉంటుంది. విధులపై అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటాం. డిసి లిస్టు గడువులోగా రెవెన్యూ కార్యాలయానికి పంపించాలని ఆదేశాలు జారీ చేశాం. అధికారులు, సిబ్బంది వారికి నిర్దేశించిన సమయానికి కార్యాలయానికి చేరుకోవాలని, తాను సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సిఐటియు మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అనంతసాగరం

సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు అనంతసాగరం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద సిఐటియు జెండాను మండల నాయకురాలు సునీత ఆవిష్కరించారు. మహాసభల పోస్టర్ను సిఐటియు మండల అధ్యక్షులు మీరా మొహిద్దీన్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి ఉప్పలపాటి మస్తాన్ మాట్లాడుతూ "ఐక్య పోరాటం" అని నినాదంతో దేశంలోని అన్ని సమరశీల పోరాటాల్లో సిఐటియు అగ్రభాగాన ఉందన్నారు. ఎమర్జెన్సీ కాలంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను ఎదిరించి నిలబడిన ఏకైక కార్మిక సంఘం సిఐటియు అని అన్నారు. గత 11 సంవత్సరాల నుంచి కేంద్రంలో ఉండే మోదీ నాయకత్వంలో ఉండే బిజెపి ప్రభుత్వం వచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు. పెట్టుబడిదారుల దోపిడీకి అడ్డంగా ఉన్నాయని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు. అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్‌లు, ఇఎస్ఐలు, బోనస్‌లు అమలు కావడం లేదన్నారు. స్కీమ్ వర్కర్లు అయిన అంగన్‌వాడీ, ఆశ, వెలుగు విఒఎల జీతాలు పెరగడం లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల కాలంలో కార్మికవర్గం ఎన్నడూ ఇన్ని అష్ట కష్టాలు ఎదుర్కోలేదన్నారు. పాలకులు, పెట్టుబడిదారులు ఒక్కటై కార్మిక వర్గంపై దాడి చేస్తున్నారన్నారు. కార్మిక వర్గాన్ని ఐక్యం చేసే కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాడే కర్తవ్యాలను ఎలా నిర్ణయించాలో ఈ సిఐటియు 18వ అఖిల భారత మహాసభల్లో చర్చిస్తామన్నారు. కావున 2025 డిసెంబర్ 31 తేదీ నుండి 2026జనవరి 4వ తేదీ వరకు జరిగే మహాసభలను జయప్రదం చేయాలన్నారు. జనవరి 4వ తేదీ విశాఖపట్టణంలో జరిగే బహిరంగ సభలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా సహాయకార్యదర్శి అన్వర్ బాషా, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు పెంచల నరసమ్మ, నూర్జహాన్, సల్మా, భాజ్యమ్మ, ఆయమ్మలు, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు సంధాని, ఆటో కార్మికసంఘం మండల కార్యదర్శి మస్తాన్, షబ్బీర్, సామ్యూల్ తదితరులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి సర్టిఫికెట్లు పంపిణీ



సర్టిఫికెట్లు అందుకున్న ఎన్‌సిసి కేడేట్లు

ప్రజాశక్తి-కావలి : కావలి వెంగళరావు నగర్‌లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో ఆదివారం 2023-2025 బ్యాచ్ ఎన్‌సిసి కేడేట్స్‌కు 'ఎ' సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు విచ్చేసిన 18వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్ శానం హరి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సిసి ద్వారా క్రమశిక్షణ అలవాటు చేసుకుని మంచి పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని, ఎన్‌సిసి సర్టిఫికెట్లను ఉన్నత విద్యలోనూ, ఉద్యోగాలలోనూ అవకాశాలుగా మలుచుకొని, తద్వారా లబ్ది పొందాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన ఎటువంటి సహాయాన్ని అయినా అందించే దానికి సంసిద్ధం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీ మేధా జూనియర్ కళాశాల లెక్చరర్ ఐ.వి. ఫణిరాజ్ మాట్లాడుతూ ఎన్‌సిసి అంటేనే ఎఎన్‌ఒకు చాలా పని ఉంటుందని, పేపర్, కంప్యూటర్ వర్క్ చాలా కష్టపడి చేయాలని, అలాంటిది పాఠశాలలో తన సబ్జెక్టులు తను బోధిస్తూ ఈ ఎన్సిసి పని కూడా చేస్తున్న ఎఎన్ఒ సేవలను కొనియాడారు. విద్యార్థులు ఎన్‌సిసి ద్వారా క్రమశిక్షణ అలవాటు చేసుకొని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి పౌరులుగా అభివృద్ధి చెందాలని కోరారు. తరువాత ఎన్‌సిసి అధికారి తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ కేడేట్స్‌లో దేశభక్తి ఉండాలని, 'ఎ' సర్టిఫికెట్‌తోనే ఆగిపోకుండా, అవకాశం ఉన్న వరకు 'బి', 'సి' సర్టిఫికెట్లు పొందే దానికి కళాశాలను ఎంచుకోవాలని, ఆర్మీలో, నేవీలో ఎటువంటి ఉద్యోగాలు ఉన్నాయో, ఎలా సేవలందించవచ్చునో, ఆయా పరీక్షలు ఎలా సన్నద్ధం కావాలనో కూలంకషంగా విద్యార్థులకు వివరించారు. తరువాత క్యాడేట్స్ కు 'ఎ' సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మొత్తం ఎన్సిసి నావెల్ థర్డ్ ఆఫీసర్ టి.కొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

పర్యావరణంపై 'గ్రీన్ రన్'

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఆదివారం గ్రీన్ రన్ కార్యక్రమాన్ని పసుపులేటి లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పర్యావరణం పచ్చదనాని కాపాడేందుకు గ్రామ ప్రజలకు పచ్చని చెట్లు శ్రీగంధం, ఎర్రచందనం విత్తనాలను గ్రామస్తులకు పంపిణీ చేయడం తిరిగిందని, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడదామని, గ్రామస్తులకు చెట్ల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నిర్వహకురాలు పసుపులేటి లక్ష్మి, మండలం నాయకులు వీరాల శ్రీనివాసులు యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో వ్యవసాయరంగం అభివృద్ధి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వ్యవసాయ రంగంలోని వ్యవస్థలను పునరుద్ధ రిస్తూ రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా వ్యవసాయ రంగం బలోపేతానికి చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పునరుద్ఘాటిం చారు. ఆదివారం సాయంత్రం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో పండుగ వాతావరణంలో "రైతన్నా...మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సమక్షంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కమిటీ చైర్మన్‌లు, సభ్యులు, నీటి సంఘాల చైర్మన్‌లు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ పదవులు పొందిన వారిని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతు ప్రస్థానం లో ప్రధాన భాగస్వామ్య వ్యవస్థలైన వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సాగునీటి సంఘాలను పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకొస్తున్నామన్నారు. గతంలో నిర్వీర్యమైన ఈ వ్యవస్థలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రక్రియను పూర్తి చేసి రైతులనే సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రైతుకు అండగా నిలిచామన్నారు. సోమశిల హై లెవెల్ పనులను కూడా మొదలుపెట్టి మర్రిపాడు మండలానికి నీళ్లు ఇవ్వాలన్నదే తమ లక్ష్యంగా మంత్రి తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేయమని అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. ఎరువులను, విత్తనాలను ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తున్నట్లు వివరించారు. రైతులకు అన్ని విధాలా తోడుగా ఉంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, వ్యవసాయ శాఖ ఎడి నర్సోజిరావు, ఆర్‌డిఒ పావని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు

'సంయుక్త'కు అరుదైన గుర్తింపు

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పి-4 అమలులో కావలి పట్టణానికి చెందిన సంయుక్త సేవాసంస్థకు అరుదైన గుర్తింపు లభించింది. సంయుక్త సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలను విజయవాడలోని పి4 కేంద్ర కార్యాలయం గుర్తించింది. ఈ మేరకు ఆదివారం కావలి విచ్చేసిన పి4 మార్కెటింగ్ టీమ్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను రికార్డు చేసింది. ఈ సందర్భంగా కావలి పట్టణం తుపాన్ నగర్ లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో 25 బంగారు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు బియ్యం అందజేయడంతో పాటు, ఒక నిరుపేద వృద్ధ మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం టిఫిన్ అంగడి నిర్వహించుకోవడం కోసం అవసరమైన వస్తువులను అందజేశారు. అలాగే పి4 స్ఫూర్తితో సంస్థ కార్యాలయంలో 70మంది బంగారు కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత ట్యూషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా కావలి నియోజకవర్గ పి4 కోఆర్డినేటర్ జి.సత్యానందం, సంయుక్త సేవాసంస్థ ద్వారా మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలకు సేవలందిస్తున్న డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ పద్మజ, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ విజయ భాస్కర రావు, ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్ర నాయుడు, పచ్చిపులుసు వెంకన్న, సభ్యులు పిఐ జాఫర్ ఖాన్, ఎం.అజిత్ బాబు, షేక్ ఖాదర్ బాషా, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, కె.సాయి చైతన్య, రామమూర్తి, మల్లేశ్వరి, లిఖిత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమం విజయవంతానికి పిలుపు



ప్రజాశక్తి-ఉదయగిరి : కూటమి ప్రభుత్వాన్ని నిరసిస్తూ చేపట్టే కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమంను విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమంను గవర్నర్‌కు అందజేయాల్సిన సంతకాల పత్రాలను రాష్ట్ర కార్యాలయానికి పంపేందుకు సోమవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్దకు చేరుకోవాలన్నారు. అక్కడనుండి మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పించి అనంతరం ర్యాలీగా విఆర్‌సి సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడి నుండి కోటి సంతకాల ప్రతులు ఉన్న వాహనంను జెండా ఊపి తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని 8 మండలాల కన్వీనర్ లు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : డి.ఆర్. విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో ఆదివారం డి.ఆర్. పేరుపై 60మంది నిరుపేద వృద్ధులకు రూ.60వేలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు, ఒక్కొక్కరికి రూ.60 పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త, మోడరన్ టెక్స్‌టైల్స్ అధినేత నరసింహారావు వృద్ధుల కు తన స్వీయ నిధులతో నరసింహారావు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ వినయకుమార్ రెడ్డి, నరసింహారావు నీరజ, కోడలు దివ్య, సేవా సమితి చైర్‌పర్సన్ దొడ్ల లక్ష్మీ, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో రూరల్ డిఎస్‌పి సందర్శన

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు పోలీస్ స్టేషన్‌ను రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి ఆదివారం రౌడీషీటర్లకు నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ కార్యక్రమంలో భాగంగా, వారు మంచి నడవడికతో ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనల్లో పాలుపంచుకోకూడదని రౌడీషీటర్లకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఆదివారం రౌడీషీటర్లు, ప్రాపర్టీ క్రైమ్‌లలో ఇన్వాల్వ్ అయిన వారందరినీ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి ప్రస్తుత కార్యకలాపాలపై నిత్య నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రోడ్డు భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌ను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ అజిత్ వెజెండ్ల ఆదేశాల మేరకు.. కఠిన చర్యలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ ముత్యాలరావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆటలపోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చిన్నతనం నుండి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాల న్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అపస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటిల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, సిఐ గంగాధర్ తదితరులతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలని, అలాంటి వారికి తమవంతు ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కంచి పరమేశ్వరరెడ్డి తన సేవా కార్యక్రమాల ద్వారా ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. ఇదే పాఠశాలలో చదివి ఇదే పాఠశాలలో బహుమతి ప్రదానోత్సవానికి కంచి పరమేశ్వరరెడ్డి రావడం ఎంతో శుభపరిణామమని, అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయి చేరాలని, సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా 400 మీటర్ల బాలుర పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిన వారికి రూ.2వేలు,ద్వితీయ బహుమతి రూ.1500, తృతీయ బహుమతి రూ.1000, 200 మీటర్ల బాలికల పరుగు పందెం ప్రథమ బహుమతి రూ.2వేలు, ద్వితీయ బహుమతి రూ.1500, తృతీయ బహుమతి రూ.1000 వంతున అందజేశారు. అనంతరం విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ నేతాజీ సుబ్బారెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, అపస్మా ఆత్మకూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ కోటేశ్వర రెడ్డి సెక్రటరీ మల్లికార్జున నాయుడు, ట్రెజరర్ వెంకటేశ్వర్ల రెడ్డి, గౌరవ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, జిల్లా సెక్రటరీ రామ్మోహన్ రెడ్డి, బిఎంఆర్ స్టోర్స్ కన్వీనర్ ప్రభాకర్, ఇతర కరస్పాండెంట్లు పాల్గొన్నారు.





ప్రజాశక్తి

రెడ్‌సెల్యూట్
కామ్రేడ్ పెంచలయ్య
సంస్మరణ ప్రత్యేక అనుబంధం IV పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం 15 డిసెంబర్ 2025

లాల్ సలాం.. కామ్రేడ్..!

మీ త్యాగం వృథా కాదు.. మీ ఆశయం సజీవం..



కామ్రేడ్ కె. పెంచలయ్య(ఫైల్)

"మా ప్రాంతంలో గంజాయి అమ్మకాలు సాగ నివ్వం..మా బిడ్డల బతుకులు పాడుకానివ్వం." అంటూ గర్జించిన గొంతు మూగ బోయింది... "డప్పుకొట్టి..గజ్జ కట్టి... గళంవిప్పి" విప్లవ గీతాలు అలపించిన పాట ఆగిపోయింది. ఎర్రజెండాను తమ ప్రాంతంలో రెపరెపలాండిం చడానికి చిన్ననాటి నుంచి కన్నకలలు కరిగి పో యాయి..ఒక పాట, ఒక నినాదం..ఒక ఆశయం ఆగినా తాను న్నామంటూ వేల గొంతులు ఒక్కటై గర్జిస్తున్నాయి.. నీ ఆశయాలు కొన సాగిస్తాం.. లాల్ సలాం కామ్రేడ్ ..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలోని బోడిగాడితోట తరతరాలుగా పేదలు శ్మశానం వద్ద కాపురాలుంటూ భిక్షమెత్తుకొని, వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు... 1989 జనవరి 16న సరోజనమ్మ, కుమార్ దంపతులకు పెంచలయ్య జన్మించారు. నిరుపేద కుటుంబంలో ఆరుగురు సంతానంలో పెంచలయ్య మూడో వారు. ఇద్దరు అక్కలు, ఒక చెల్లి, ఇద్దరు తమ్ముళ్లు. నగరంలోని పప్పులవీధిలోని వైవిఎం పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నారు.అదే ప్రాంతంలోకాపురం ఉంటూ, తన పాఠశాలలో చదువుకున్న దుర్గాను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరి అన్యోన్య దాంపత్యానికి కుమార్‌దేవ్, నికిల్ జన్మించారు. నగరంలోని నిప్పో సెంటర్‌లోని మైథిలీ స్కూల్‌లో తొమ్మిది, ఐదో తరగతి చదువుతున్నారు..పెంచలయ్య వెంకటేశ్వరపురంలోని ఐటిఐ కాలేజీలో చదువుకున్నారు. చిన్నప్పటి నుంచి సిపిఎం పట్ల ఆకర్షతులయ్యారు. ఆయన మంచి గాయకుడు.



పార్టీ పతాకాన్ని భౌతికకాయంపై కప్పుతున్న వి. శ్రీనివాసరావు, జిల్లా నాయకత్వం..

ఉత్సాహవంతుడు, ప్రజానాట్యమండలిలో పాటలు పాడుతూ ప్రజలను చైతన్య పరిచారు. డివైఎఫ్ఐలో జిల్లా కమిటీ సభ్యుడిగా పనిచేశారు. సిపిఎంలోనూ చురుకైన కార్యకర్త . ఎక్కడ పార్టీ కార్యక్రమాలు, ఉద్యమాలు జరిగినా పెంచలయ్య తమ పాటలతో ఉత్సాహ పరిచేవారు. శ్మశానాల మధ్య మగ్గిపోతోన్న వీరి జీవితాల్లో కలెక్టర్ జానకీ, ఎస్‌పి రమణమూర్తికి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. దొంగతనాలు, దోపిడీలు, చెడువ్యవసనాలతో నడుస్తోన్న యువతను మంచి మార్గంలో పెట్టడానికి అక్కడ నుంచి మరో చోటుకు తరలించడానికి ప్రయత్నం చేశారు..

యువత మార్పుకోసమే ఆర్‌డిటి కాలనీ..!

యువతలో మార్పు తీసుకు రాడానికి బోడిగాడితోటలో ఉన్న పేదలను కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు సమీపంలోని ఆర్‌డిటి కాలనీకి 2020లో తరలించారు. కలెక్టర్ జానకి స్థలం చూపించగా, అనంతపురానికి చెందిన ఆర్‌డిటి సంస్థ ఇక్కడ గృహనిర్మాణం చేసింది. ఇక్కడ వచ్చిన తరువాత మార్పుకోసం పెంచలయ్య చూశారు. అరవ కామాక్షితోపాటు,ఆమె కుటుంబం గంజాయి, దొంగతనాలు, దోపిడీకి పాల్పడేవారు. కాలనీలో అలాంటి పనులు చేయొద్దని అనేకసార్లు నచ్చచెప్పారు. మన పిల్లలు మారాలి, వారి బతుకులు మారాలని అనేకసార్లు కామాక్షి, ఆమె సోదరులకు పెంచలయ్య చెప్పారు. మరోచోట కాపురం ఉంటున్న కామాక్షి ఇక్కడ యువతను ఆదే పనులకు ప్రేరేపించేవారు. అప్పటికే డివైఎఫ్ఐ, ప్రజానాట్య మండలి, సిపిఎంలో చురుగ్గా పాల్గొనే పెంచలయ్య కాలనీలోని యువతను సంఘం కట్టారు. గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. మా కాలనీలో గంజాయి అమ్మకాలు చేయొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

పోలీసులతో కలిసి సభలు నిర్వహించారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నగరంలో గంజాయికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందులో కేరళ ఎంపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గంజా యికి వ్యతి ోకంగా పెంచలయ్య యువతను సమీకరించి, ఉద్యమం ప్రారంభించారు. మహిళల్లో చైతన్యం తీసుకు రాడానికి తన భార్య దుర్గాను మహిళా సంఘం అధ్యక్షురాలు నియమించారు. (మిగతా 4లో)



పెంచలయ్య భార్య, పిల్లలతో కలెక్టర్ హిమాన్ను శుక్లాను కలిసి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్

సర్కారు ఉదాసీనత సరికాదు..

పెంచలయ్య కుటుంబానికి భరోసా కల్పించాలి : విఎస్‌ఆర్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

"పెంలచయ్య త్యాగం వృథా కాదు...జనం కోసం సమాజంలో మార్పు కోసం పనిచేశారు. ఆయన హత్యపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు సూటిగా ప్రశ్నించారు. ఈ విషయంపై సిఎం చంద్రబాబు, హోంమంత్రి అనితలకు లేఖ రాశారు. పెంచలయ్య సతీమణి, పిల్లలను ఆదుకోవాలన్నారు. నవంబర్ 28న హత్య జరిగిన వెంటనే ఆయన 29న నెల్లూరు వచ్చారు. ఆసుపత్రివద్ద వెళ్లి నివాళి అర్పించారు. గంజాయి ముఠాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఆస్పత్రి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు తోపాటు పెద్ద ఎత్తున, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. గంజాయి ముఠాహత్యా రాజకీయాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినదించారు. ఆర్‌డిటి కాలనీ వద్ద జరిగిన సంతాపం సభలో వి.శ్రీనివాసరావు పెంచలయ్య భౌతికకాయంపై ఎర్రజెండా కప్పారు. గంజాయి పై రాష్ట్రవ్యాపిత ఉద్యమం నిర్మిస్తామని, ఎక్కడా గంజాయి బ్యాచ్ ఆటలు సాగనివ్వమని హెచ్చరించారు.అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. గంజాయి గుండాల పెంచలయ్యను హత్య చేసి, ఆ కుటుంబానికి అన్యాయం చేశారని, ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలన్నారు.ప్రజల కోసం, సమాజం కోసం పనిచేసి ప్రాణత్యాగం చేసిన పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, రెండు ఎకరాల పొలం, పిల్లల చదువుకోడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ హిమాన్ను శుక్లా తప్పకుండా ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని, సిఎం కార్యాల యంలో మాట్లాడి ఏర్పాటు చేస్తామన్నారు. భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆదేశాలురు జారీ చేశారు. కలెక్టర్ హిమాన్ను శుక్లా ఎస్‌పి అజితాతో ప్రత్యేకంగా మట్లాడి కేసును త్వరగా పూర్తి చేయాలని, హంతకులకు శిక్షపడేలా చూడాలని, సెక్షన్ కఠినంగా ఉండాలని ఆదేశించినట్లు తెలిసింది. నెల్లూరు జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఉన్నారు.

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంతో గొప్ప చరిత్ర ఉంది..అందులో భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) కు ప్రత్యేకత ఉంది..ఇక్కడ జరిగిన సామాజిక, ప్రజా ఉద్యమాలు, వర్గ పోరాటాల్లో ప్రజల కోసం ప్రాణాలను త్యాగం చేశారు.. అందులో ఇటీవల గంజాయి ముఠా చేతిలో అత్యంత కిరాతకంగా హత్యకు గురైన పెంచలయ్య ఒకరు.. సిపిఎం నిర్వహించిన ప్రజా పోరాటాల్లో ఒక్కో ఉద్యమంలో ఒక్కో ఉద్యమ కారుడు అశువులుబాశారు...దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య... సింహపురి ఉద్యమ శిఖరం జక్కా వెంకయ్య స్ఫూర్తితో ఆపార్టీ పోరాటాలు కొనసాగిస్తూనే ఉంది...నెల్లూరు జిల్లాలో కమ్యూనిస్టు నేతలు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎందరో విప్లవకారుల త్యాగాల ఫలితంగా కమ్యూనిస్టులకు సింహపురిలో ప్రత్యేక గుర్తింపు వచ్చింది.. కార్మికులు... కర్షకులు... కష్టజీవులు. సామాన్యులకోసం పెంచలయ్య వంటి యువ కార్యకర్తలు త్యాగాలు చేస్తూనే ఉన్నారు..

వారి త్యాగం వృథా పోదు...

ఉద్యమానికి 'ఒక్కడు'..!



కామ్రేడ్ కె. పెంచలయ్య

ఇదీ.. సిపిఎం చరిత్ర -25 మంది ప్రాణ త్యాగం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

"గంజాయి అంతం...యువత పంతం..' అంటూ యువతను చైతన్యం చేశారు...మా ప్రాంతంలో గంజాయి అమ్మొద్దు మా బిడ్డల భవిష్యత్తును నాశనం చేయొద్దు అంటూ కె. పెంచలయ్య పెద్ద పోరాటమే చేశారు..డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యునిగా, ప్రజానాట్యమండలి కళాకారునిగా, సిపిఎం నేతగా నెల్లూరు నగరంలోని కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ ఆర్‌డిటి కాలనీలో ప్రత్యేక గుర్తింపు పొందారు. తమ పూర్వీకులులాగా పేదరికంలో మగ్గకుండా, చెడు అలవాట్లకు దూరంగా తమ వాళ్లను మార్పు చేయాలనే గొప్ప ఆశయంతో పెంచలయ్య నడిచారు. ప్రభుత్వం చేయాల్సిన పనిని తన భుజాలపై వేసుకొని అందరినీ సంఘం కట్టి నాయకుడై నడిపించారు... సిపిఎం నిబద్ధతతో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఆ ప్రాంతంలో పేరు తెచ్చుకున్నారు. పోలీసులు, ప్రజలు, నాయకులతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా నడుంభిగించారు. పెంచలయ్య బతికుంటే తమ ఆటలు సాగవని గ్రహించిన గంజాయి ముఠా లీడర్ అరవ కామాక్షి 14 మందితో కలిసి నవంబర్ 28న దారికాచి తమ బిడ్డల ఎదుటే అత్యంతదారుణంగా హత్య చేశారు.. ఈ హత్యను ప్రజలు తీవ్రంగా ఖండించారు. జిల్లా వ్యాపితంగా డిసెబంర్ 2న బంద్ పాటించారు. ఇది ఒక్క పెంచలయ్యతోనే కాదు. దశాబ్దాలుగా ఎందరో సిపిఎం నాయకులు, కార్యకర్తలు మతోన్మాదులు, భూస్వాములు, సారా గుండాలు, గంజాయి ముఠాలు, నక్సల్స్, గుండాలు, చేతుల్లో అశువులు బాశారు..25 మంది ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారు.. అందులో కొందరి గురించి ఇప్పటికీ ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు.. .కార్మిక నాయకులుగా పేరున్న వి.మాలకొండారెడ్డి 1936 జూన్ 6న ఉదయగిరి ప్రాంతంలో కొండారెడ్డి, రమణమ్మలకు జన్మించారు. 9 వతరగతి వరకు నెల్లూరులోనే చదువుకున్నారు. 1953 నుంచి పార్టీతో కొనసాగారు. 1969నుంచి సిపిఎంకు పూర్తి కాలం కార్యకర్తగా మారారు. నెల్లూరు నగరంలో కీలకమైన నాయకులుగా ఎదిగారు. 1980లో నెల్లూరు ఎంఎల్‌ఎగా పోటీ చేశారు. 9440ఓట్లు వచ్చాయి. 1981లో మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అదే ఏడాది సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఆయన గొప్ప నాయకులుగా పేరు తెచ్చుకున్నారు. సిపిఎం ఎదుగుదల, ఆయన పేరును సహించని రాడికల్స్ ఆయనపై కత్తికట్టారు. 1985 మార్చి 28న మోడల్ స్కూల్ ప్రాంతంలో అత్యంత కిరాతకంగా హత్య చేశారు. 29న జరిగిన అంతిమయాత్రలో వేలాది మంది పాల్గొన్నారు. ఇప్పటికీ మాలకొండారెడ్డి పేరు చెబితే ఆపార్టీ నాయకులు, కార్యకర్తలకు ఉద్వేగం వస్తుంది. ఆయన పేరుపై నెల్లూరు నగరంలో ఒ



వి. మాలకొండారెడ్డి



మన్సూర్



గోను చలపతి



మేకల చెంచయ్య

కాలనీనే ఉంది. నెల్లూరు యువజనోద్యమంలో కీలకనేత మన్సూర్ . హలీమాబీ, హబీబుల్లా సాహెబ్ దంపతులకు 1942 ఏప్రిల్ 22న మన్సూర్ జన్మించారు. 1972లో ఆయన సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. నెల్లూరు యువజనోద్యమంలో కీలకనేతలు మారారు. నెల్లూరు నగరంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. 1978 డిసెంబర్ 28 రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వెళుతోన్న మన్సూర్‌పై గూండాలు గొడ్డళ్లు, బరిసెలతో దాడిచేశారు. ఒంటినిండా గాయాలయ్యాయి..దాడిలో కుడిచేయి తెగిపోయింది. చనిపోయారని వదిలివెళ్లిపోయారు. ఆయనకు పిపిసిలో వైద్యం అందివ్వడంతో ప్రాణాలు నిలిచాయి. ఒక చేయి కోల్పోయారు. మళ్లీ తిరిగి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. 1987 జనవరి 13న బోగి పండుగ రోజు ఏసి కూరగాయల మార్కెట్ వద్ద రాడికల్స్ ఆయనపై బరిసెలు, గొడ్డళ్లతో డాడిచేశారు. దాడిలో ఎడమ చేయి తెగిపడి పోయింది. ఈ దాడికి పాల్ప డిన ఇద్దరు వ్యక్తులను ప్రజలు తరిమితరిమి కొట్టి చంపారు. మన్సూర్‌కు నెల్లూరులో వైద్యం అందించారు. మెరుగైన చికిత్సకోసం మద్రాసు తీసుకెళ్లారు. 14న ఆయన తుదిశ్వాస విడిచారు. మన్సూర్ రెండు చేతులను నరికేశారు. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా నరికారు. నెల్లూరు ప్రజల మనస్సుల్లో మన్సూర్ బాయ్‌గా చిరస్థాయిగా నిలిచిపోయారు.ఆయన పేరుపై నెల్లూరులో ఒక కాలనీ ఉంది.. ఇది సిపిఎం చరిత్ర.

మతోన్మాదుల దాడిలో వీరమరణం..!

గోను చలపతి, మేకల చెంచయ్య ఇద్దరు యువజన సంఘన నాయకులు నెల్లూరు నగరంలో డివైఎఫ్ఐ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. గోను చలపతి విద్యార్థి నాయ కులుగా ఎదిగి, ఉమ్మారెడ్డిగుంట ప్రాంతానికి చెందిన ఆయన పార్టీలో కీలకంగా పనిశారు. 1970 మే 27న రాఘవయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. చెంచయ్య 1972 జూన్ 19 మేకల ధర్మయ్య, రమణమ్మ దంపతులకు పేద కుటుంబంలో జన్మించారు. నెల్లూరు నగరంతోపాటు, జిల్లాలో డివైఎఫ్ఐలో కీలకంగా పనిచేసిన వారిని మతోన్మాదులు అత్యంత కిరాతంగా హత్య చేశారు. 1998 జూన్ 18 నగరంలోని అర్చన ధియేటర్ ప్రాంతంలో సినిమాకు వెళ్లిన ఇద్దరు నాయకులు అప్పుడే బయటకొచ్చారు. పథకం ప్రకారం బిజెపి గూండాలు కత్తులు, గొడ్డళ్లతో అతి కిరాతకంగా హత్యచేశారు. గుర్తుపట్టలేనంతగా నరికీ నరికీ చంపారు. యువజనోద్యంలో కీలకంగా ఉన్న ఇద్దరు నేతలను సిపిఎం కోల్పోయింది. ఈ ఇద్దరు నేతల పేరుపై చలపతి, చెంచయ్యనగర్‌లు నెల్లూరు నగరంలో ఉన్నాయి.

భూపోరాటం..సారా ఉద్యమంలో..!

1979 ఫిబ్రవరిలో సిపిఎం ఆధ్వర్యంలో కొడవలూరు మండలం, యల్లాయపాళెంలో జరిగిన భూపోరాటం ఎంతో ప్రత్యేకమైంది. ఇది నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి మామ ఊరు. పేదలు భూమికోసం పెద్ద ఉద్యమమే చేశారు. వందల మంది వివిధ రాకాల ఆందోళనలు చేశారు. ఎర్రజెండా చేతపట్టి భూముల్లోకి దిగేవారు. గ్రామంలో కమ్యూనిస్టులు పెద్ద ఎత్తున భూముల్లోకి దిగారు. అప్పటికే అక్కడకు వచ్చిన పోలీసులు లాఠీ ఛార్జీలు చేయడంతోపాటు, మహిళలపైన విచక్షణరహితంగా విరుచుకుపడ్డారు. ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 18 సంవత్సరాల యువకుడు గాలంకి తిరుపాలు కడుపులోకి తూటా దిగింది. ఈ పోరాటంలో ఉత్సాహంగా పాల్గొన్న వడ్లపూడి రమణమ్మపై పోలీసులు కాల్పులు జరిపారు. చేయికి తూటా దిగింది. తిరుపాలు ఈ పోరాటంలో మృతి చెందారు. రమణమ్మకు చెయ్యి తొలగించారు. యల్లాయపాళెం భూపోరాటం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చింది. నెల్లూరు జిల్లాలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. 1992లో జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున పోరాటాల జరిగాయి. టిపి గూడూరు మండలం, నరుకూరు సెంటర్‌లో సారా దుకాణాన్ని మూయాలని అక్కడ ప్రజలు పోరాటం చేశారు. దుకాణాన్ని యజమాని రాడ్లు, కర్రలతో దాడి చేశారు. ఉద్యమంలో కీలకంగా ఉన్న వెలిచర్ల నారాయణపై దాడిచేశారు. 1992 నవంబర్ 25న మృతి చెందారు. ఇలా రాడికల్స్, బిజెపి గూండాలు, భూస్వాములు, దాడుల్లో ఎందరో సిపిఎం నేతలు ప్రాణాలు కోల్పోయారు. దామర మడుగులో అంకులయ్య, కొల్లు యాదగిరి, ఇలా ఎందరో నాయకులు ప్రజల కోసం తమ ప్రాణాలను బలిదానం చేశారు. ఆదే స్ఫూర్తితో సిపిఎం నాయకులు, కార్యకర్తలు అంకురిత దీక్షతో పోరాటాలకు ముందుకు తీసుకెళుతున్నారు.

పెంచలయ్య స్మారక జాతా

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభకు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

గంజాయి ముఠా చేతిలో అత్యంత కిరాతకంగా హత్యకు గురైన కె.పెంచలయ్యకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25 మహాసభలు ఘనం నివాళి అర్పించింది. తిరుపతిలో జరుగుతోన్న మహాసభలకు నెల్లూరు నుంచి పెంలచయ్య స్మారక జాతాను తీసుకెళ్లారు. ఈనెల 11న నెల్లూరులో ప్రారంభమైన జాతా నగరంలో పర్యటించింది. గంజాయికి వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణాలు విడిచిన పెంచలయ్య త్యాగాన్ని ప్రజలు గుర్తు చేసుకున్నారు. మూడ్రోజులు జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు పెంచలయ్యకు ఘనంగా నివాళి అర్పించింది. భార్య దుర్గా, కుమారులు దేవ్, నిఖిల్ ఎస్ఎఫ్ఐ మహాసభల్గో పాల్గొన్నారు. సభకు హాజరైన ప్రతినిధులు పెంచలయ్య త్యాగానికి జోహార్లు అర్పించారు.



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలో పెంచలయ్య సతీమణి, పిల్లలకు జ్ఞాపిక అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ మాజీ నేత వెంకటేశ్వరరావు



పెంచలయ్య స్మారక జాతాను మహాసభలో అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మూలం రమేష్, ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా నాయకులు

గంజాయిని అరికట్టిస్తాం..

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి- రూరల్ ఎంఎల్ఎ



సిపిఎం నాయకులు కె. పెంచలయ్య గంజాయి బ్యాచ్ చేతిలో అత్యంత కిరాతంగా హత్య చేయబడ్డారు. ఆర్‌డిటి కాలనీలో ప్రజలను చైతన్య పరిచారు. ప్రభుత్వంతో కలిసి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనేక సార్లు గంజాయి విషయమై నన్ను కలిశారు. ఎప్పుడు కాలనీ సమస్యలు, ప్రజల ఇబ్బందులు గురించి మాట్లాడేవారు. సిపిఎం నాయకునిగా నిబద్ధతతో పనిచేసే కార్యకర్త. ఆ ప్రాంతంలో గంజాయి వద్దు అన్నందుకు హత్య చేశారు. ఎవరినీ ప్రభుత్వం వదలదు,. ఇప్పటికే 15 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. కఠినమైన శిక్ష పడుతుంది. పెంచలయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాను. తనకు అవకాశం ఉన్నంత వరకు సాయం చేశాను. పిల్లల చదువులను నా ఇద్దరు కూమార్తెలు బాధ్యత తీసుకున్నారు. ఆ కుటుంబానికి ఏ అవసరం ఉన్నా . సిపిఎం నాయకులతో కలిసి అందజేస్తాను. అది నా బాధ్యతగా తీసుకుంటాను. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎక్కడా గంజాయి పేరు వినిపించకుండా అన్ని రాజకీయపార్టీలతో కలిసి ఉద్యమం నిర్మిస్తాం.

యువతను కాపాడుకోవాలి

పి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎల్‌సి



గంజాయి మహమ్మారి నుంచి యువతను కాపాడుకోవాలి, ఇప్పటికే జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలు విక్రయాలు ఎక్కువయ్యాయి. దీనిని అరికట్టడం కోసం పోరాటం చేసిన సిపిఎం నాయకులు పెంచలయ్యను పొట్టన పెట్టుకున్నారు. జిల్లా వ్యాపితంగా విశ్వవిద్యాలయం , కాలేజీ, పాఠశాలల్లో గంజాయి విక్రయాలు పెరిగి పోతున్నాయి. పోలీసులు మరింత దృష్టి పెట్టి మాదకద్రవ్యాలు, గంజాయిని అరికట్టాలి. యువత దేశానినికి భవిష్యత్తు మత్తుకు బానిసగా మారిపోతు న్నారు. ప్రభుత్వం గంజాయిని అరికడ ్తామని చెబుతున్నా విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నాయి. తల్లి దండ్రులు పిల్లలను చూసి కన్నీళ్లు పెడుతున్నారు. పోలీసులకు ప్రభుత్వం స్వేచ్ఛ ఇవ్వాలి. ఎక్కడా గంజాయి బ్యాచ్‌లు కనిపించకుండా కట్టుదిట్టమైన భద్రత తీసుకోవాలి, రాజకీయాలకు అతీతంగా అందరూ ఉద్యమంలా పనిచేసేనప్పుడు ప్రశాంతమైన నెల్లూరు కనిపిస్తోంది.

పెంచలయ్య హత్యకు నిరసనగా..

పెల్లుబికిన ప్రజాగ్రహం..



- రాష్ట్రవ్యాప్త నిరసన జ్వాలలు



పెంచలయ్య భౌతిక కాయం వద్ద పార్టీ కండువా కప్పుతున్న రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా నాయకత్వం



బంద్ సందర్భంగా వామపక్షాల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో నిర్వహించిన భారీ ర్యాలీ

ప్రజానాట్యమండలి కళాకారుడు, డివైఎఫ్ఐ నాయకులు, సిపిఎం సభ్యులు కె.పెంచలయ్యను గంజాయి ముఠా అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా సిపిఎం, వామపక్షాలు, ప్రజాసంఘాలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించాయి. రాష్ట్ర వ్యాప్తంగా కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంతిమయాత్రలో అశేషంగా ప్రజలు పాల్గొని నివాళులర్పించారు. గంజాయి అంతం.. పంతం అంటూ నినదించారు. పెంచలయ్య మరణంతో ఒక్కసారిగా గంజాయిపై పోరాటానికి అందరూ సిద్ధమవుతున్నారు.



సంతాప సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు రమాదేవి



కోవూరులో వామపక్షాల బంద్ దృశ్యం



సుందరయ్యకాలనీ జాతీయ రహదారిపై నిరసన




ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరసన ప్రదర్శన



ఆత్మకూరులో..



ఆర్‌టిసి బస్టాండ్ వద్ద రూరల్ సిపిఎం నేతల నిరసన



గంజాయి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు



బంద్ సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్ వద్ద మానవహారం



హత్యకు నిరసనగా ఆస్పత్రి ప్రాంగణంలో నిరసన ర్యాలీ



నెల్లూరు నగరంలో బంద్‌తో షాపుల మూత



ఆర్‌డిటి కాలనీలో గంజాయికి వ్యతిరేక కార్యక్రమంలో పెంచలయ్య



ప్రజాఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటున్న పెంచలయ్య



గంజాయికి వ్యతిరేకంగా సంతకాల సేకరణలో..



సతీమణి దుర్గా, పిల్లలతో పెంచలయ్య (ఫైల్)

నాకు పార్టీ అండగా నిలిచింది..!


- పెంచలయ్య సతీమణి దుర్గా



మా ఆయన ఆర్‌డిటి కాలనీ ప్రజల్లో మార్పు తీసుకురావాలనుకున్నారు. ఎప్పుడు సిపిఎం కోసం, మా ప్రాంత ప్రజల కోసం ఆలోచన చేసేవారు. ఆయన పాటలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనుకున్నారు.. గంజాయి ముఠా మా భర్తను పొట్టన పెట్టుకుంది. ఆయన మరణం నన్ను కుంగదీసింది. ఏం చేయాలో.. ఎలా బతకాలో.. తెలియని సమయంలో మా పార్టీ.. నాకు.. నా కుటుంబానికి.. ఈ ప్రాంతంవారు అండగా నిలిచారు. నేను మహిళా సంఘం ఆర్‌డిటి కాలనీ అధ్యక్షురాలుగా ఉన్నాను. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు వచ్చారు. పార్టీ అండగా ఉంటుందని ప్రకటించారు. నాకు, నా బిడ్డలకు నాయకులు, కార్యకర్తలు తోడుగా ఉంటారని చెప్పారు. రాష్ట్ర వ్యాపితంగా నిరసనలు చేశారు. జిల్లా బంద్ చేశారు. అప్పుడే పెంచలయ్య గురించి దేశానికి తెలిసింది. ఆయన మరణం వృథా కాలేదు. దేనికోసం ప్రాణాలు పోగొట్టుకున్నారో అది ఆసాధ్యమవుతోందని నాకు అనిపిస్తోంది. నా భర్తను ప్రజలు గుర్తుపెట్టుకుంటారు. ఆయన ఆశయం కోసం నేను, నా కుటుంబం పనిచేస్తాం. ఎందరో నాకు ధైర్యం చెప్పారు. భరోసాగా నిలిచారు. పార్టీ నాయకులు నన్ను కలెక్టర్ వద్దకు తీసుకెళ్లారు. ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక సాయం కోసం తమ వంతు కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి వరకు పెంచలయ్య త్యాగం వెళ్లింది. నా భర్త లేడనే బాధ నాకున్న, పార్టీ నా వెంట ఉందనే ధైర్యం ఉంది.

ప్రజా ఉద్యమం నిర్మిస్తాం..

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



నెల్లూరు జిల్లాలో సిపిఎం అనేక సామాజిక, ప్రజా ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉంది. గంజాయి కోసం పోరాడుతూ మా కార్యకర్త పెంచలయ్య హత్యకు గురయ్యారు. గంజాయికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్మిస్తాం. పెంచలయ్య ఏ ఆశయం కోసం పనిచేశారో.. దానిని పూర్తి చేయడానికి ప్రతి నాయకుడూ, కార్యకర్త పనిచేస్తారు. అరవ కామాక్షి లాంటి వ్యక్తులు మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రజల కోసం, సమాజ శ్రేయస్సు కోసం ప్రాణాలు పోగొట్టుకున్న పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి, ఆర్థిక సాయం అందించడంతో పాటు, ఉద్యోగం, పొలం ఇవ్వాలి, పెంచలయ్య కుటుంబానికి పార్టీ మొత్తం అండగా ఉంటుంది. సిపిఎం జిల్లాలో ఎందరో నేతలను పోగొట్టుకుంది. అసాంఘిక, మతో న్మాద, గంజాయి, సారా ముఠా ప్రజా ఉద్యమా లను, సిపిఎంను అడ్డుకోవాలని చూశాయి. ఏ రోజు పార్టీ వెనుకం వేయలేదు. పెంచలయ్య ఆశయం కోసం నిత్యం పోరాటం సాగిస్తాం. గంజాయి లేకుండా తరిమేస్తాం..

లాల్ సలాం.. కామ్రేడ్..!

(మొదటి పేజీ తరువాయి)

అందరిలో మార్పు తీసుకురావాలని ఎన్నో ప్రయత్నాలు చేశారు.

కక్ష గట్టి..కాపుకాచీ..! :- పెంచలయ్య మంచికోసం, తమ వారి బాగుకోసం పరితమించారు. ఇదే అక్కడ గంజాయి బ్యాచ్‌కు నచ్చలేదు. అందుకే కక్ష కట్టారు..కాపు కాచీ హత్యచేశారు. నవంబర్ 28న తన ఇద్దరు కుమారులను నిప్పో సెంటర్ పాఠశాల నుంచి స్కూటీలో ఇంటికీ తీసుకొస్తున్నారు. అప్పటికే పథకం రచించిన అరవ కామాక్షి, మరో 14 మంది పథకం ప్రకారం వలపన్నారు. ఆర్‌డిటి కాలనీ సమీ పంలోకి రాగానే ఒక్కసారిగా స్కూటర్లపై వచ్చిన హంతకులు మూకుమ్మడిగా కత్తులతో దాడిచేశారు. కన్న బిడ్డలున్నారనే జాలీ లేకుండా అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అక్కడికక్కడే మృతి చెందారు. హత్యకు పాల్పడిన కామాక్షితోపాటు 14 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. జైలుకు తరలించారు.

న్యాయం జరుగుతుంది.. : ఎస్‌పి



పెంచలయ్య భార్యాపిల్లలతో మాట్లాడుతున్న ఎస్‌పి అజితావేజెండ్ల

పెంచలయ్యను గంజాయి బ్యాచ్ అత్యంత కిరాతకంగా హత్య చేసింది. అందులో 15 మంది పాల్గొన్నారు. అందరినీ అరెస్ట్ చేశాం.. జైలుకు పంపాం.. ఎవరినీ వదలం.. కఠినమైన శిక్షపడేలా చూస్తాం.. అని ఎస్‌పి అజితా వేజండ్ల అన్నారు. ఆమె పెంచలయ్య కుటుంబ సభ్యులను తన కార్యాలయానికి పిలిపించుకొని ప్రత్యేకంగా మాట్లాడారు. భార్యాపిల్లలతో గంజాయికి వ్యతిరేకంగా తయారుచేసిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరింప చేశారు. తమ పూర్తి సహాయ సహాకారాలుంటాయని పెంచలయ్య కుటుంబానికి ఎస్‌పి భరోసా కల్పించారు. పెంచలయ్య పిల్లలిద్దరితో మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, సమాజంలో మంచిగాఎదగాలని కోరారు. ఎప్పుడు ఏసహాయం కావాలన్నా.. కలవాలని సూచించారు.